# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

బుధవారం 24-09-2025 పేజీలు : 8




# ఆదివాసులు ఈ దేశానికి మూలవాసులు



- ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది
- పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క సారలమ్మ తల్లులు
- సమ్మక్క సారలమ్మ ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది
- రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):

ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులని,ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు.మంగళవారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంకు హెలికాప్టర్ లో మధ్యాహ్నం 12 గంటల 27 నిముషాలకు చేరుకున్న రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి,పర్యావరణం, అటవీ,దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ,సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డిలకు రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎస్సీ,ఎస్టీ,గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,వరంగల్ మహబూబాబాద్ ఎంపీలు కడియం కావ్య,పొరిక బలరాం నాయక్,ఎమ్మెల్సీ లు,ఎమ్మెల్యేలు,జిల్లా కలెక్టర్ దివాకర,జిల్లా ఎస్పీ శబరీష్ పుష్పగుచ్ఛాలు ఇచ్చి ఘనస్వాగతం పలికారు.హెలిప్యాడ్ నుండి కమాండ్ కంట్రోల్ రూం ప్రాంగణంలో ముఖ్య మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.గిరిజన కొమ్ముకోయ నృత్యంతో, గిరిజన సంప్రదాయం ప్రకారం గద్దెల వద్దకు సిఎంకు ఘన స్వాగతం పలికారు.

మిగతా 8లో...



## మండలంలో ఆగని గుడుంబా తయారీ



- ప్యాకెట్ల రూపంలో సరఫరా
- గుట్టు చప్పుడు కాకుండా ముడి పదార్థాల సరఫరా
- పటిక బదులు కెమికల్ పౌడర్ వాడుతున్నారు
- దెబ్బ తింటున్న ప్రజల ఆరోగ్యాలు
- నిమ్మకు నిరేత్తినట్టు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు

2 లో..

## యూరియా కొరతతో రైతు కంట కన్నీరు

కృత్రిమ కొరతను ఏర్పరుస్తున్న యూరియా పంపిణీ కేంద్రాలు

బ్లాక్ మార్కెట్ కు యదేచ్ఛగా యూరియా సరఫరా

చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు

కృత్రిమ కొరతను పలువురు అధికారులు ప్రభుత్వ తప్పుగా చూపుతున్నరని వినికిడి

6 లో..

## మండలంలో ఆగని గుడుంబా తయారీ

**- ప్యాకెట్ల రూపంలో సరఫరా**

**- గుట్టు చప్పుడు కాకుండా ముడి పదార్థాల సరఫరా**

**- పటిక బదులు కెమికల్ పౌడర్ వాడుతున్నారు**

**-దెబ్బ తింటున్న ప్రజల ఆరోగ్యాలు**

**- నిమ్మకు నిరేత్తినట్టు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు**

**పలిమెల సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా



పలిమెల మండలంలో గుడుంబా తయారీ ఆగడం లేదని పలువురు ప్రజలు వాపోతున్నారు. అడవి మండల మైన పలిమేల మండలం కి గుట్టు చప్పుడు కాకుండా గుడుంబా తయారీకి అవసరమైన ముడి పదార్థాలు రావడంతో గుడుంబా తయారీ ఆగకుండా జరుగుతుందని, గుడుంబా తయారీలో ముఖ్యంగా బెల్లం పట్టిక పదార్థాలు వాడేవారు కానీ అందుకు భిన్నంగా బెల్లం కు బదులు చక్కెరను వాడుతూ పట్టిక కు బదులు కెమికల్ పౌడర్ ని వాడుతున్నారని, ఇది మేడారం మీదుగా మండలంలోకి సరఫరా అవుతున్నదని విశ్వసనీయ సమాచారం. ఈ ముడి పదార్థాలు ఎప్పుడు వస్తున్నాయి ఎలా వస్తున్నాయి అనేది తెలియాల్సి ఉంది. గుడుంబా లో ఈ కెమికల్ పౌడర్ వాడితే ప్రజల ఆరోగ్యాలు దెబ్బ తినడమే కాక మూత్రపిండాల, లివర్ సమస్యలు, రక్తనాళాలు చెడిపోయే ప్రమాదం ఉందని పలువురు విద్యావంతులు అంటున్నారు. ఇలాంటి ప్రమాదకరమైన కెమికల్ పౌడర్ మండలానికి ఎవరు చేర వేస్తున్నారు అనే విషయాలు తెలియాల్సి ఉంది. ఇలా తయారు చేసిన గుడుంబా ను కవర్ ప్యాకెట్ల రూపంలో పొరుగు మండలాలకు ద్విచక్ర వాహనాల పై సరఫరా చేస్తున్నారని సమాచారం. ఇంత జరుగుతున్నా కూడా ఎక్సైజ్ అధికారులు నిమ్మకు నీరెత్తి నట్టు వ్యవహరించడం లో ఆంతర్యం ఏమిటో వారికి తెలియాలి. ఇప్పటికైనా స్పందించి గుడుంబా తయారీదారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## జన్మదిన వేడుకలో చిన్నారిని ఆశీర్వదించిన కోటగిరి సతీష్ గౌడ్

**టేకుమట్ల సెప్టెంబర్ 23 ప్రజాజ్యోతి న్యూస్:**టేకుమట్ల మండల కాంగ్రెస్




సీనియర్ నాయకుడు దామరవేని నారా యణరావు మనవ డు. మానస సంతోష్ దంపతుల కుమారుడు అర్వన్ నందన్ రావు మొదటి జన్మదిన వేడుకలో కాంగ్రెస్ నాయకులతో కలసి పాల్గొని చిన్నారినిఆశీర్వదించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్. ఈ కార్యక్రమంలోమండలప్రధాన కార్యదర్శి బండి రవీందర్, మండల నాయకులు చింతలపల్లి స్వామి రావు,బండిలింగ స్వామి,ఏనుగు లచ్చిరెడ్డి,అడగాని రామరావు,నడికొండ మహిపాల్ రెడ్డి, కొండేటిపోషలు,కోరేచందు,బొల్లేపల్లిశ్రీకాంత్,బొనగిరి తిరుపతి,పైడిపెల్లి కిరణ్,జంగిటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## లాండ్రీ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం

**నెక్కొండ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):** నెక్కొండ మండల లాండ్రీ షాప్స్



అసోసియేషన్ అధ్యక్షుడిగా నెక్కొండకు చెందిన రామారపు రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం నెక్కొండ పట్టణంలో నిర్వహించిన అసోసియేషన్ సమావేశంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాముతో పాటు, గౌరవ అధ్యక్షులుగా రామారపు వీరస్వామి, బండి రామస్వామి, ఉపాధ్యక్షులుగా రామారపు శ్రీమన్నారాయణ, రామారపు భద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా బండి నరేష్, కోశాధికారిగా పొట్లపల్లి వీరస్వామి, కార్యదర్శులుగా పైండ్ల సురేష్, రాయరాకుల సాంబయ్య, ఆడిటర్లుగా రామారపు విజేందర్, రామారపు విజయ్, ముఖ్య సలహాదారులుగా పైండ్ల కుమారస్వామి, మునుకుంట్ల వెంకన్న, సభ్యులుగా రామారపు రమ, రామారపు యాకమ్మ, పొట్లపల్లి భరత్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన అధ్యక్షులు రాము, లాండ్రీ షాపులకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ ఇస్త్రీ పెట్టెలను పంపిణీ చేయడంతో పాటు ప్రభుత్వ రుణాలను అందించి ఆర్థిక సహాయం చేయాలని కోరారు. తన ఎన్నికకు సహకరించిన అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ, అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## బతుకమ్మ కుంటలో మొక్కలు నాటిన ఇన్చార్జి కలెక్టర్

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి) :** పట్టణంలోని బతుకమ్మ కుంటలో పచ్చదనం పరిశుభ్రత కోసం మంగళవారం జడ్పీ సీఈవో మాధురి షా తో కలిసి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్ సంబంధిత అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా పరిరక్షణకు బాధ్యత తీసుకోవాలని అధికారులకు సూచించారు. పర్యాటకులకు ఆహ్లాదకరంగా ఉండేందుకు మొక్కలు అందంగా పెంచాలన్నారు. బతుకమ్మ కుంటను అందంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. ఉద్యాన శాఖ అధికారి మాట్లాడుతూ బతుకమ్మ కుంటలో పచ్చదనం కొరకు ఐదు లక్షలు మంజూరి అయినట్లు తెలిపారు 3 లక్షలు గుంతలు తీసేందుకు మొక్కల పరిరక్షణకు ఖర్చు చేయనున్నా మన్నారు. రెండు లక్షలు మొక్కలకు ఖర్చు చేయడం జరుగుతుందని తెలియజేశారు. బతుకమ్మ కుంటలో పచ్చదనం



వెల్లి విరిసేందుకు, ఆహ్లాదం పెంచేందుకు 2వేలు చిన్న మొక్కలు, 40 పెద్ద మొక్కలు నాటనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్రీధర్ రావు, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## "కీ.శే.డాక్టర్ సిరంగి సౌందరయ్య"..జీవితం నేటి యువతకు ఆదర్శం

**-16వ డివిజన్ అధ్యక్షులు జాలిగాపు ప్రసన్న-రాంప్రసాద్**

**సంగెం(గీసుగొండ),సెప్టెంబర్23(ప్రజాజ్యోతి):** ప్రజాశ్రేయస్సు కోసం భారతీయ జనతాపార్టీ కోసం నిరంతరం పాటుపడిన మహోన్నత వ్యక్తి డాక్టర్ సిరంగి సౌందరయ్య అని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టికొప్పుల రాంబాబు అన్నారు.మంగళవారం రోజున బీజేపీ వరంగల్ జిల్లా కార్యాలయంలో 16వ డివిజన్ అధ్యక్షులు జాలిగాపు ప్రసన్న-రాంప్రసాద్ ఆధ్వర్యంలో 24వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జి.కే.రాంబాబు హాజరై



పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సౌందరయ్య బీజేపీ పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు కైరికే రవి కుమార్,జిల్లా కౌన్సిల్ మెంబెర్ గోదాసి అశ్విని కుమార్,బిల్లా రమేష్,డివిజన్ ప్రధాన కార్యదర్శిలు,జిల్లా సీనియర్ నాయకులు భూత్ అధ్యక్షులు,బీజేపీ నాయకులు ఉన్నారు. 15వ డివిజన్ బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో:నరహంతక నక్సలైటు గూండాలచే హత్య చేయబడ్డ,భరతమాత ముద్దుబిడ్డ భారతీయ జనతా పార్టీ నాయకులు క్రీ.శే డా.సిరంగి సౌందరయ్య 24వ వర్ధంతి సందర్భంగా మంగళవారం రోజున భారతీయ జనతా జిల్లా పార్టీ కార్యలయంలో 15వ డివిజన్ అధ్యక్షుడు ల్యాదేల్లా ప్రభాకర్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళిర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ 15వ డివిజన్ నాయకులు కార్యకర్తలు బీజేపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ సెక్టార్ పరిధిలో ఘనంగా పోషణ మాసం కార్యక్రమం



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా ములుగు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ నర్సాపూర్ సెక్టార్ అడవి రంగాపూర్ అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ నర్సాపూర్ సెక్టార్ పరిధిలో ఉన్న అంగన్ వాడీ టీచర్ల ఆధ్వర్యంలో మంగళవారం పోషణ మాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ ములుగు ప్రాజెక్ట్ సిడిపిఓ శిరీష హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా సిడిపిఓ శిరీష మాట్లాడుతూ..స్త్రీ శిశు,వృద్ధుల సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలకు,గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పోషణమాసం సందర్భంగా పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ఉపయోగాల గురించి వివరించాలని సూచించారు. ఐసిడిఎస్ లాబోక్తులకు అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి రోజూ ప్రభుత్వం ఆరోగ్య లక్ష్మి ద్వారా అందిస్తున్నపౌష్టికాహారం అందించడం జరుగుతుందని,ఆరోగ్య లక్ష్మి ద్వారా అందిస్తున్నపౌష్టికాహారాన్ని లాభోక్తులుతప్పనిసరిగా తీసుకోవాలని కోరారు. పౌష్ఠికాహారం ఉత్పత్తులపై అవగాహన కల్పించారు. అదేవిధంగా స్థానికంగా ఉన్న ఆహార పదార్థాలతో పౌష్టికాహారాన్నితయారు చేసుకోవాలని గర్భిణీస్త్రీలకు,తల్లులకు సూచించారు. ఈ పోషణ మాసంలో భాగంగా సామ్ మామ్ పిల్లలను సైతం గుర్తించి వారికి సరైన పోషకాహారం అందించాలని తెలిపారు. పోషణ మాసం కార్యక్రమం సందర్భంగా అంగన్వాడీ టీచర్లు తయారు చేసిన ఆహార పదార్థాలను ప్రదర్శించారు. ఇవి అక్కడున్న వారందరినీ ఆకట్టుకున్నాయి. తర్వాత పువ్వులు,కూరగాయలు,ఆకుకూరలతో బతుకమ్మలు పేర్చి బతుకమ్మ ఆట ఆడారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ సెక్టార్ సూపర్ వైజర్ కళావతి,ములుగు డిసి మమత,ములుగు బ్లాక్ కో ఆర్డినేటర్ వెంకటరాజు, స్టేట్ ఈ క్వాలిటీ నాగేశ్వర రావు,అంగన్వాడీ టీచర్లు అడవి రంగాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని గర్భిణీ స్త్రీలు,బాలింతలు, కిషోర బాలికలు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యాగశాలలో లోకకళ్యాణార్థం జగన్మాత రుద్రపరమేశ్వరి యాగం

## వేయి స్తంభాల దేవాలయంలో రుద్రేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

హన్మకొండ 23 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి). చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో రుద్రేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు రెండవ రోజు భక్తి ప్రపత్తులతో కొనసాగాయి. అశ్వయుజ శుద్ధ విదియ మంగళవారం ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమైన ఈ వేడుకల్లో అమ్మవారిని ఖడ్గమాల మూలమంత్ర యుక్తంగా చతుష్షష్టి ఉపచార పూజలతో అన్నపూర్ణ దేవిగా అలంకరించి, నీరాజన మంత్రపుష్పాల అనంతరం భక్తులకు దర్శనమిచ్చారు. యాగశాలలో లోకకళ్యాణార్థం జగన్మాత రుద్రపరమేశ్వరి యాగం ఘనంగా నిర్వహించబడింది. ఈ యాగం జరిగే ప్రాంతం సస్యశ్యామలంగా మారుతుందని, దుర్భిక్షాలు, దుఃఖాలు, అవాంఛనీయ పరిణామాలు చోటు చేసుకోవని వేదోక్తంగా భావిస్తారని పండితులు పేర్కొన్నారు. చండీవినాయక ఉపాసన ప్రాముఖ్యతను వివరించారు. అమ్మవారు వైష్ణవిగా సుఖసంపదలను ప్రసాదిస్తారని, శాకాంబరిగా సౌభాగ్య మంగళాలను ఇస్తారని, రుద్రేశ్వరి దేవిగా సకల సంపదల ప్రసాదిని అని భావిస్తూ మహా చండీయాగం గణపతి, నవగ్రహ, రుద్ర, సుదర్శన సహితంగా నిర్వర్తించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో యాగాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వరంగల్‌లోని ప్రముఖ వస్త్రసంస్థ సీ ఎం ఆర్ వారు అన్నప్రసాద వితరణ నిర్వహించగా, విశాఖపట్నం నుండి విచ్చేసిన భక్తులు సహా వేలాదిమంది భక్తులు ప్రసాదాన్ని



స్వీకరించారు. సాయంకాలం తాదూరి రేణుక శిష్యబృందం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి భక్తులను ఆకట్టుకున్నారు. సోమవారం రాత్రి 8 గంటలకు వరంగల్ నగర పాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, ఆమె భర్త ఎలక్ట్రిసిటీ సిఎండి వరుణ్ రెడ్డి దంపతులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం సేవా కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, కోన శ్రీకర్, కిషన్లాల్ పాల్గొన్నారు. అలాగే ఈవో ధరణికోట అనిల్ కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించగా, దేవాదాయ ధర్మాదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ మల్లెల రామకృష్ణారావు అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. రెడ్‌క్రాస్ సభ్యులు ఇవి శ్రీనివాసరావు కూడా దర్శనం చేసుకున్నారు.

# భారీ వర్షానికి కూలిన నిరుపేద ఇల్లు

## కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ తీవ్ర ఆగ్రహం

### బీజేపీ ఎస్సీ మోర్చా నాయకుడు చెదిరం రాకేష్



ఎల్కతుర్తి సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి): ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి గ్రామస్థురాలు కొలిపాక సరోజన నివాసం కూలిపోయింది. కూలిన ఇళ్లను బిజెపి మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ ఆదేశాల మేరకు బిజెపి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా బీజేపీ ఎస్సీ మోర్చా నాయకుడు చెదిరం రాకేష్ స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం నిజమైన పేదలను పక్కనబెట్టి తమ పార్టీ కార్యకర్తలకే ఇండ్లు కేటాయించిందని, ఇప్పటికే ఇండ్లు ఉన్నవారికే మరిన్ని సౌకర్యాలు అందజేసిందని ఆయన మండిపడ్డారు. అసలు నిరుపేదలు ఇంతవరకు ఆశ్రయం లేక నానా ఇబ్బందులు పడుతుండగా కాంగ్రెస్ ప్రభుత్వం మౌనంగా ఉందని ఆరోపించారు. అధికారులు వెంటనే స్పందించి కొలిపాక సరోజనకు ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని అసలు నిరు పేదలకు చెందాల్సిన హామీలను పక్కదారి పట్టకుండా చూడవలసిన బాధ్యత ఎంతైనా ఉంది అని రాకేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ, దసరా పండుగ ఏర్పాట్ల కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేయాలి

## పంచాయితీ కార్యదర్శులు ఇబ్బందులు పడుతున్నారు గత బకాయిలు విడుదల చేయాలి

### గండ్ర యువసేన జిల్లా అధ్యక్షులు, సొసైటీ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి

గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్23: భూపాలపల్లి జిల్లా తెలంగాణలో ఆడబిడ్డలు అత్యంత సంతోషంగా జరుపుకునే పండుగ సద్దుల బతుకమ్మ, మరియు దసరా పండుగ ఏర్పాట్ల కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని, గ్రామాల్లో పరిశుద్ధ పనులు ఇతర పనులు చేయించలేక కార్యదర్శులు అనేక ఇబ్బందులు పడుతున్నారని గత బకాయిలు చెల్లించి కార్యదర్శులను ఆదుకోవాలని గండ్ర యువసేన జిల్లా అధ్యక్షులు, గణపురం సొసైటీ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి అన్నారు



రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేస్తూ పంచాయతీ కార్యదర్శుల పట్ల అనవసర భారం వేస్తూ ఇబ్బందులకు గురి చేస్తుందని, పని భారంతో అప్పుల బాధతో కొందరు కార్యదర్శులు చనిపోతున్నారని ఇప్పటికైనా వస్తున్న బతుకమ్మ దసరా పండుగ లను దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామ పంచాయతీకి పదివేల నుండి లక్ష రూపాయల వరకు ఏర్పాట్ల కోసం నిధులు విడుదల చేయాలని, ఇప్పటివరకు కార్యదర్శులు ఖర్చుపెట్టిన మొత్తం డబ్బులను అందించాలని కార్యదర్శుల పట్ల ప్రభుత్వం మానవత దృక్పథం తో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే, జిల్లా కలెక్టర్ గారు మంచి మనస్సుతో స్పందించి మన జిల్లాలో ఉన్నటువంటి గ్రామాలకు జిల్లా మినరల్ ఫండ్ డి ఎం ఎఫ్ టీ/సి ఎస్ ఆర్ నిధుల నుండి డబ్బులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు పండుగ వేళ కార్యదర్శులు అప్పుల పాలు కాకుండా చూడాలని అన్నారు అలాగే గ్రామాల్లో గ్రామ పంచాయితీ సిబ్బందికి కూడా పండగ పూట ప్రభుత్వం అండగా ఉండాలని పూర్ణచంద్రారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# అమ్మవారిని దర్శించుకున్న ముల్కనూర్ ఎస్సై రాజు

భీమదేవరపల్లి, సెప్టెంబర్ 23( ప్రజా జ్యోతి): భీమదేవరపల్లి మండలం ముల్కనూరులోని వివేకనంద యూత్



ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి అమ్మవారిని ముల్కనూర్ ఎస్సై రాజు దర్శించుకున్నారు. యూత్ సభ్యులు ఎస్సై కి స్వాగతం పలికారు. అనంతరం వారు దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక అర్చన పూజలు నిర్వహించారు. వీరిని కమిటీ సభ్యులు సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. మండపం ఏర్పాటు పట్ల నిర్వాహకులను ప్రశంసించారు. విగ్రహ ప్రతిష్ఠ వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనాథ్, రాంబాబు, శ్రీకాంత్, లోకేష్, మోహన్, గణేష్ చరణ్,లల్లు, శ్రీలత, సునీత, మాధవి, నికిత, తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడికి ఎల్.ఓ.సి అందజేసిన ఈటెల రాజేందర్



కమలాపూర్, సెప్టెంబర్-23(ప్రజాజ్యోతి): కమలాపూర్ మండలం శంభునిపల్లి గ్రామానికి చెందిన పెండ్యాల నాగిరెడ్డి గతంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమంలో నాగిరెడ్డి శస్త్రచికిత్స కోసం అవసరమైన రూ. 1,00,000 ఎల్.ఓ.సి (లెటర్ ఆఫ్ క్రెడిట్)ను మల్కాజ్గిరి ఎంపీ, మాజీ మంత్రి ఈటెల రాజేందర్ మంగళవారం బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఈటెల మాట్లాడుతూ, ప్రజల కష్టసుఖాలలో తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని, బాధితుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అవసరమైతే మరిన్ని సహాయాలు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. నాగిరెడ్డి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, తమ సమస్యను గుర్తించి తక్షణమే స్పందించి ఆర్థిక సహాయం అందించిన ఈటల రాజేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలు కూడా ఈటల సహాయానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పత్రికా విలేకరిని దూషించిన ఎమ్మార్పీఎస్ నాయకుడిపై కేసు నమోదు

హసన్ పర్తి, సెప్టెంబర్-23(ప్రజాజ్యోతి): మద్యం మత్తులో విచక్షణ కోల్పోయి ఓ ప్రధాన పత్రిక విలేకరికి ఫోన్ చేసి దూషిస్తూ బెదిరింపులకు పాల్పడిన ఎమ్మార్పీఎస్ నాయకుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం వివరాల్లోకి వెళితే.. హసన్ పర్తికి చెందిన ఓ ప్రధాన పత్రిక విలేఖరిని ఎమ్మార్పీఎస్ నాయకుడు ఆరేపల్లి పవన్ ఈనెల 16న రాత్రి సుమారు 9 గంటల ప్రాంతంలో ఫోన్ చేసి మద్యం మత్తులో దుర్భాషలాడుతూ బ్లాక్ మెయిల్ చేస్తూ బెదిరింపులకు పాల్పడ్డాడు అని, అంతేకాకుండా మీ పత్రికలో నా పేరు ఎందుకు రాయలేదంటూ దుర్భాశలాడుతూ బెదిరింపులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురిచేశాడు అని, ఫోన్ రికార్డ్ ఆధారంగా బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడు ఆరేపల్లి పవన్ పై 351(2),292, 355 బిఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు హసన్ పర్తి ఇన్స్పెక్టర్ వట్టే చేరాలు తెలిపారు.

## ముత్యాలమ్మ గుడి ప్రహరీ గోడ నిర్మాణ పనులను పరిశీలించిన రంగు కుమార్ గౌడ్



**రాయపర్తి సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతిః** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోనిముత్యాలమ్మ తల్లి గుడి ప్రహరీ గోడ సిసి రోడ్డు నిర్మాణ పనులను సోమవారం పరిశీలించిన మాజీ జెడ్పీటిసి రంగుకుమార్ గౌడ్ .ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని ముత్యాలమ్మ తల్లి గుడికి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రహరీ గోడ, సీసీ నిర్మాణ పనులను ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేయిస్తున్న పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.రాయపర్తి మండల కేంద్రంలోఇటీవల గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ముత్యాలమ్మ తల్లి గుడికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రహరీ గోడ మరియు సీసీ పనులను చేయిస్తున్న ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి. ముత్యాలమ్మ గుడి వద్ద జరుగుతున్న పనులను పరిశీలించిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, ఉబ్బని సింహాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# సంగెం మండలంలో దూసుకుపోతున్న కమలం

**- కాంగ్రెస్ బీఆరెస్ పార్టీల నుండి భారతీయ జనతా పార్టీలోకి భారీగా చేరికలు**

**- పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన డాక్టర్ పగడాల కాలిప్రసాద్ రావు**



**సంగెం,సెప్టెంబర్23(ప్రజాజ్యోతి):** బీజేపీ పార్టీలో చేరిన ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకుంటానని బీజేపీ పార్టీ పరకాల నియోజకవర్గ కాంటెస్ట్ అభ్యర్థి డాక్టర్ పగడాల కాళిప్రసాద్ రావు అన్నారు. మంగళవారం రోజున మండలంలోని పళ్ళార్గుడా మొండ్రాయి నల్లబెల్లి రేఖ్యానాయక్ తండా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ బీఆరెస్ పార్టీలకు చెందిన 80 మంది కార్యకర్తలు మండల అధ్యక్షులు దామరుప్పుల చంద్రమౌళి ఆధ్వర్యంలో చేరగా వారికి బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ అభ్యర్థి పగడాల కాళీ ప్రసాద్ రావు భారతీయ జనతా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.పార్టీల చేరిన వారిలో పల్లారుగూడ ఉమ్మడి గ్రామం నుండి డాక్టర్ నునావత్ యాకూబ్ బానోతు జగన్ సలేంద్ర శ్రవణ్ చారి,అనిల్ చారి,సారయ్య,వీరన్న,నుమన్ చారి,సునీల్,మొండ్రాయి గ్రామం నుండి మామిండ్ల సంపత్ ఇమ్మడి పరమేశ్వర్,నల్లబెల్లి గ్రామం నుండి మెరుగు శ్రీకాంత్,పెంతల నాగరాజు, రేక్య నాయక్ తండా నుండి బుక్య రాజు,బానోత్ రాజ్ కుమార్,బానోతు రాజు,బానోతు వీరేందర్,మాలోత్ రాజేందర్,భూక్యా వెంకట్,బానోత్ రాజ్ కుమార్,బానోతు చరణ్,గుగులోతు రాజ్ కుమార్ తదితరులు పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బుట్టి కుమారస్వామి దేశినేని యాదగిరిరావు మండల కార్యదర్శి దాసరి కుమారస్వామి చంద్రమౌళి బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల దేవరాజు దాసరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా పందిళ్ళ శేఖర్ బాబు స్మారక నాటకోత్సవం ఆరంభం

**మై రావణ పౌరాణిక పత్తి నాటకం, ఖరీదైన జైళ్లు నాటకం**




**హన్మకొండ 23 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి).** తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ , ఎఫ్ డి సి సౌజన్యంతోపందిళ్ళ శేఖర్ బాబు స్మారక నాటకోత్సవం 2025 ఉభయ రాష్ట్రలస్థాయి ఆహ్వాన నాటక పోటీలు 23 సెప్టెంబర్ కాళోజీ కళాక్షేత్రం వేదికగా మంగళవారం ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా తడకమళ్ళ రామచంద్రరావు విశిష్ట అతిధి శ్యాం ప్రసాద్,ఆత్మీయ అతిథి పందిళ్ళ అశోక్ బాబు , పులి కృష్ణమూర్తి ,తెలంగాణ రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య అధ్యక్షుడు ఆకుల సదానందం, వనం లక్ష్మీకాంతారావు సభాధ్యక్షులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముఖ్యఅతిథి తడకమల్ల రామచంద్ర రావు మాట్లాడుతూ.. పందిళ్ల శేఖర్ బాబు నాటక ప్రస్థానం గురించి ప్రస్తావిస్తూ వివిధ రాష్ట్రాలలో తనదైన ముద్ర వేసినటువంటి గొప్ప నటుడు పందిళ్ళ శేఖర్ బాబు తన నటన చాతుర్యంతో అనేక మందిని మెప్పించి ప్రజల ఆదరాభిమానాలు సంపాదించారని పద్యనాటక రంగంలో తనదైన ముద్ర వేశారని అన్నారు.మాట్లాడుతూ నేటి టెక్నాలజీ యుగంలో యువత సినిమా టీవీలకే అంకితం అవుతుందని సంక్షిప్తమైన ఇతివృత్తంతో సమాజానికి మంచి చెప్పేటటువంటి నాటకాలను ఆదరణ తక్కువగా ఉంటుందని, ప్రజలు వీటిని ప్రోత్సహించడం వల్ల సమాజంలో కొంతవరకైనా మార్పు వస్తుందని ఇవి అంతరించిపోకుండా కళాపోషకులు కళాకారులను ప్రోత్సహించాలి అని అన్నారు. రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య అధ్యక్షుడు ఆకుల సదానందం మాట్లాడుతూ నాటక రంగం పునరాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ,కళాపోషకుల ద్వారా సహాయం అందేలా చూస్తానని నాటక రంగాన్ని బ్రతికించాలని తెలిపారు. పందిళ్ళ అశోక్ బాబు మాట్లాడుతూ యువత నాటక రంగం వైపు మొగ్గు చూడడానికి ప్రభుత్వం వారు నంది,గరుడ వంటి విశిష్ట సంస్థలు నిర్వహించిన నాటక పోటీలలో ప్రదర్శన చేసి తద్వారా వచ్చినటువంటి సర్టిఫికెట్స్ కి భవిష్యత్తు ఉద్యోగాలు తగిన కోటా కల్పించాలని కోరారు. తదనంతరం సన్మాన గ్రహీత పులి కృష్ణమూర్తి శేఖర్ బాబు స్మారక పురస్కారంతో సన్మానించిన తర్వాత మొదటి రోజు నాటిక చైతన్య భారతి కరీంనగర్ ఖరీదైన జైళ్లు ప్రస్తుత సమాజంలో ప్రతి ఇంటిలో, నెలకొన్న సమస్యల ఇతివృత్తంతో పరమాత్మ శివరాం రచన, మంచాల రమేష్ దర్శకత్వంలో అద్భుతంగా ప్రదర్శించారు .ఈ నాటకానికి పందిళ్ళ రమేష్ బాబు, అశోక్ కుమార్, మహేష్ బాబు పారితోషకం అందజేశారు. రెండవ నాటికగా నవ జ్యోతి కళామండలి జద్చర్ల మై రావణ పౌరాణిక పత్తి నాటకం రచన, దర్శకత్వం తడకమల్ల రామచంద్రరావు సంపంగి కృష్ణ నిర్వహణలో ప్రదర్శించారు.. ఈ నాటికకు పారితోషికం వనం లక్ష్మీ కాంతారావు, ఓడపల్లి చక్రపాణి, హనుమకొండ జిల్లా నాటక సమాచారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు దేవరరాజు రవీందర్రావు , మాడిశెట్టి రమేష్, సీత వెంకటేశ్వర్లు, గూడూరు బాలాజీ, వనపర్తి రాజేంద్రప్రసాద్,జూలూరు నాగరాజు, తాటికొండ లక్ష్మణ మూర్తి, రవీందర్ రాగి వీర బ్రహ్మచారి మరియు కవులు ,కళాకారులు, కళాభిమానులు, నగర ప్రజలు పాల్గొని నాటకాలను ఆసాంతం వీక్షించారు ఆనందించారు.

## చిన్నారి నీ ఆశీర్వదించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసు రెడ్డి

**రాయపర్తి సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతిః**వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు అయిత జంపి సమీప బంధువు నవదీప్ కుమార్ 21వ రోజు హైదరాబాదులో నిర్వహించగా ఈ వేడుకలలో పాల్గొని రాష్ట్ర మంత్రి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఫంక్షన్కు వెళ్లి చిన్నారిని ఆశీర్వదించి 3000 రూపాయల ఆర్థిక సహాయం అందించిన రాజరాజేశ్వర స్వామి ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి. ఆర్థిక సహాయాన్ని చిన్నారి కుటుంబ సభ్యులకు ఎస్టీ యునియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మిగతా కుటుంబ సభ్యులు యువకులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ యువజన సంఘం ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**ప్రముఖ నాయకుడు సాతూరి చంద్రమౌళికి ఘన సన్మానం.**

**ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మధుపాక ఎల్లయ్య**



**ఎల్కతుర్తి సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి)ః**అంబేద్కర్ యువజన సంఘం 49వ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం తరఫున ప్రముఖ నాయకుడు ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన సాతూరి చంద్రమౌళికి ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధుపాక ఎల్లయ్య హాజరై మాట్లాడుతూ సాధారణ సభ్యునిగా ప్రారంభించి మండల, జిల్లా అధ్యక్షుడిగా అంబేద్కర్ సిద్ధాంతాలను గ్రామాలకు చేర్చిన చంద్రమౌళి సేవలు ప్రశంసనీయం. అగ్రవర్ణ దాడులను అడ్డుకోవడంలో ముందుండి పోరాడారు. యువతలో సమానత్వం, విద్య, హక్కుల సాధనకు కృషి చేశారు. అని కొనియాడారు. ఈ వేడుకలో సంఘ నాయకులు, సభ్యులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేద మధ్యతరగతి కుటుంబాలకు దసరా కానుకగా జీఎస్టీ తగ్గింపు

**నరేంద్ర మోదీ నిర్ణయంపై ప్రజలు హర్షం**

**బిజెపి మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్**



**నల్లబెల్లి, సెప్టెంబర్ 23( ప్రజా జ్యోతి):**పేద, మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీఎస్టీ స్లాబ్‌లను తగ్గించడం పట్ల ప్రజలు సంబరాలు వ్యక్తం చేస్తున్నారు. దసరా పండుగ కానుకగా వచ్చిన ఈ నిర్ణయంపై సామాన్యులు ప్రధానమంత్రి మోదీ కి కృతజ్ఞతలు తెలిపారని నల్లబెల్లి మండల బీజేపీ అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, జీఎస్టీ పన్నులు తగ్గించడం పేద, మధ్య తరగతి ప్రజలకు ఒక వరంగా మారింది. కొత్త స్లాబ్‌లు మంగళవారం నుంచే అమల్లోకి వచ్చాయి. ముఖ్యంగా సామాన్యులు వినియోగించే ఆహార పదార్థాలు, రోజువారీ అవసరాలు, ఔషధాలు, ఎలక్ట్రానిక్స్, బ్యూటీ %఑% ఫిజికల్ సర్వీసులు, గృహ నిర్మాణ సామగ్రి, ఆటోమొబైల్స్ వంటి విభాగాల్లో జీఎస్టీ తగ్గించడం ఆర్థిక ఉపశమనం కలిగిస్తోంది అని తెలిపారు. అలాగే మోదీ ప్రభుత్వ జీఎస్టీ సంస్కరణలు కేవలం ధరల తగ్గింపు కాదని, సామాన్యుల అభ్యున్నతికి నిదర్శనమని ఆయన అన్నారు. కాంగ్రెస్ పాలనలో ధరల భారంతో ఇబ్బందులు ఎదుర్కొన్న పేదలకు మోదీ నిర్ణయం ఊరట కలిగిస్తోందని తెలిపారు. దసరా, బతుకమ్మ పండుగలకు ముందే కేంద్ర ప్రభుత్వం పేదలకు గిఫ్ట్ ఇచ్చిందని వినయ్ గౌడ్ అన్నారు. పేద కుటుంబాల ఖర్చులు తగ్గించడమే మోదీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. పండుగ రోజుల్లో పేద కుటుంబాలు కూడా సంతోషంగా కొనుగోలు చేయగలిగేలా ఈ నిర్ణయం సహకరిస్తుంది అని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు, ఉపాధ్యక్షులు గుర్రపు నరేష్, సీనియర్ నాయకులు వల్లే పర్వాతలు, నాగిరెడ్డి రాజిరెడ్డి, మండల నాయకులు మురికి మనోహర్, ములుక రాజేష్, ఓదెల అశోక్, నాగపూరి సాగర్, గుగులోతు రాందాన్, అశోక్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి "క్రీ.శే.డాక్టర్ సిరంగి సౌందరయ్య"

**-సంగెం మండలంలో ఘనంగా సౌందరయ్య 24వ వర్ధంతి వేడుకలు**

**-సౌందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళోర్పించిన మండల అధ్యక్షుడు డి.చంద్రమౌళి**

**సంగెం,సెప్టెంబర్23(ప్రజాజ్యోతి):** బడుగు బలహీన వర్గాలతో పాటు కార్మిక,కర్షకుల కోసం అనునిత్యం పోరాడిన భారతీయ యోధుడు క్రీ.శే.డాక్టర్ సిరంగి సౌందరయ్య అని బీజేపీ సంగెం మండల పార్టీ అధ్యక్షుడు దామెరుప్పుల చంద్రమౌళి(సి.ఎం)అన్నారు.మంగళవారం రోజున మండలంలోని గొల్లపల్లి గ్రామంలో బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో సౌందరయ్య 24వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ..డాక్టర్ సిరంగి సౌందరయ్య నిత్యం పేద ప్రజల కోసం పాటుపడుతూ..ప్రజలే నా కుటుంబ సభ్యులు అని,ప్రజా పోరాటంలో ముందున్న నాయకులు సౌందరయ్య అని కొనియాడారు.ఇంతటి మహనీయుడి వర్ధంతి వేడుకలను నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు.భారతదేశంలో భారతీయ జనతా పార్టీ నిర్మాణంలో ప్రధాన భూమిక పోషించిన



సౌందరయ్య తన జీవితాన్ని ప్రజలకు అంకితమిచ్చిన గొప్ప నాయకుడన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నంద్యాల సతీష్,మండల కార్యదర్శి దాసరి కుమారస్వామి,మండల కార్యవర్గ సభ్యులు అనుముల రాజు కాసాని కట్టయ్య చంద్రమౌళి మండల నాయకులు భూక్య మల్లేష్ బుచ్చయ్య సింగారపు శ్రీను పరికి స్వామి వార్డు మెంబర్ లింకలపల్లి స్వామి మాజీ ఉపసర్పంచ్ రాజావీరు భూత్ అధ్యక్షులు దాసరి నరేష్ బెజ్జంకి రాజు నరేందర్ మెరుగు రాజు తదితరులు పాల్గొన్నారు.

# 'సంఘమేశ్వర స్వామి దేవాలయం'లో అమ్మవారి శ్రీ చక్రం నందు కుంకుమార్చన నిర్వహించిన మహిళలు

**సంగెం,సెప్టెంబర్23(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో శ్రీ గంగా భవాని సమేత సంఘమేశ్వర స్వామి దేవాలయంలొ 2వ రోజు  అన్నపూర్ణ అలంకారంలొ భక్తుల పూజలు అందుకొని కొలువై ఉన్నదని అర్చకులు అప్పే నాగార్జున శర్మ తెలిపారు.ఆడపడుచులు అమ్మవారి శ్రీచక్రం నందు ప్రత్యేకంగా కుంకుమార్చన కార్యక్రమము నిర్వహించడం జరిగిందని నవరాత్రులలో భాగంగా శనివారం రోజు చండి హోవనం రుద్రహోవనం ఉదయం 11:00 గంటలకు నిర్వహిస్తున్నట్టు ఆలయ అర్చకులు తెలిపారు.భక్తులు పూజా హెూమ కార్యక్రమంలొ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.ఈ పూజా కార్యక్రమంలొ అర్చకులు భక్తులు దీక్షా స్వాములు పాల్గొన్నారు.



# కాట్రపెల్లిలో జరిగే రావణ వధ ఉత్సవాలకు రావాలని ఎస్ఆర్ఆర్ శ్రీనివాస్ రెడ్డికి ఆహ్వానం

**యువ శక్తి యవజన సంఘ సభ్యులు**

**రాయపర్తి సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతిః** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన యువశక్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో త్వరలో జరుగనున్న దసరా పండుగ రావణ వద ఉత్సవాలలో ముఖ్య అతిధిగా పాల్గొనాలని కోరుతూ ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ని మంగళవారం హైదరాబాద్ లో తన ఎస్ ఆర్ ఆర్ కార్యాలయం



లో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించిన కాట్రపల్లి గ్రామ యువశక్తి యూత్ అసోసియేషన్ సభ్యులు. ఈ సందర్భంగా యువకుల కోరిక వరకు హాజరవుతానని తెలిపిన శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాట్రపల్లి గ్రామం యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతిః** వరంగల్ జిల్లా రాయపర్తిమండలంలోని కిష్టాపురం క్రాస్ రోడ్ వద్ద టిఆర్ఎస్ పార్టీ నాయకులు వాంకుడు సేవాలాల్ మంగళవారం అనారోగ్యంతో మృతిచెందగా సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుఇంటికి వెళ్లి మృతుని కుటుంబాన్ని పరామర్శించి, నివాళు లర్పించి తన ప్రగాఢ సానుభూతిని అందించారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టపురం క్రాస్ రోడ్డు ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక శాఖ మండల అధ్యక్షుడు కి సిరికొండ పరామర్శ




**టేకుమట్ల సెప్టెంబర్ 23 ప్రజాజ్యోతి న్యూస్:** టేకుమట్లమండలంలోనిపలుబాధితకుటుంబాలను మంగళ వారం ఎమ్మెల్సీ, శాసనమండలిప్రతిపక్షనేతసిరికొండ మధుసూదనాచారి పరామ ర్శిం చారు. మండలంలోని బూర్నపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు స్పీకర్ అభిమాని బిఆర్ఎస్ కార్మిక శాఖ మండల అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణగౌడ్ స్వప్న దంపతులు ఇటీవలప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురిగాకవారినిపరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే రామకృష్ణ తండ్రి,బూర్నపల్లి మాజీ సర్పంచ్ నేరెళ్ల చేరాలు అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందగా అతడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం వెంకట్రావుపల్లి బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మొండయ్య,టేకుమట్ల మాజీ ఉపసర్పంచ్ మచ్చ రాజయ్యలను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిఅడిగితెలుసుకున్నారు.అలాగే అంకుషాపూర్ గ్రామంలో విద్యుత్ షాక్ గురై మృతి చెందిన డిష్ఆపరేటర్ సాదా ఓదెలు కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ లు బిఆర్ఎస్ నాయ కులు కొల్లిపాక రాజయ్య,నేరెళ్ల శ్రీనివాస్,పొన్నం చంద్రయ్య,వెలిశెట్టి సురేష్,దొడ్ల కోటి,పసరగొండ లక్షణ్,తోట సాగర్,అనవేనరమేష్, ప్రభాకర్,సారయ్య,లాడేనవీన్,తిరుపతి,సమ్మయ్య,నేరెళ్ల చరణ్, ఖలీద్,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో ఇక్బాల్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** ఖిలా వరంగల్ మండల తహసిల్దార్ గా ఇటీవల నూతన పదవీ




బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ ఇక్బాల్ ను స్థానిక కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల బొకే అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమములో ఖిలా వరంగల్ పీఏసిఎస్ చైర్మన్ కేడల జనార్ధన్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, రంగసాయిపేట రామాలయ మాజీ చైర్మన్ వల్పదాసు కృష్ణ, స్థానిక నాయకులు దామరకొండ కరుణాకర్, కర్రకుమార్, పూసల కిరణ్, ఆకుతోట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో ఇక్బాల్ ను కలిసిన దివ్యాంగ నాయకులు

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం నూతన తహసిల్దార్ గా ఎండి ఇక్బాల్ ఇటీవల నియమితులయ్యారు. ఈ




మంగళవారం నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు ఎమ్మార్వో ఇక్బాల్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. పూలబొకే అందించి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం దివ్యంగా నాయకులు మాట్లాడుతూ దివ్యాంగులకు కమ్యూనిటీ భవనం నిర్మించుకోవడానికి స్థలం కేటాయించాలని మరియు ఆఫీసు లోపలికి రావడానికి దివ్యాంగులకు ర్యాంపు మరియు వీల్ చైర్ ఏర్పాటు చేయాలని మరియు దివ్యాంగుల అందరికీ 35 కేజీల బియ్యం పథకం ఇవ్వాలని విన్నవించారు. స్పందించిన తహసిల్దార్ ఇట్టి వినతిని పరిశీలిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మండల వేణుగోపాల్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గై సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రాజు మొదలగువారు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల ప్రాముఖ్యతను వివరించిన సిడిపిఓ

**ఘనంగా పోషణ మాస కార్యక్రమం**

**గర్భిణులకు శ్రీమంతాలు, పిల్లలకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు**



**పలిమెల సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):** పలిమల మండలంలోని అంగన్వాడి సెంటర్లలలో మండల్ లెవెల్ పోషణ మాస కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున సిడిపిఓ రాధిక మాట్లాడుతూ గర్భిణీలకు వెయ్యి రోజుల ప్రాముఖ్యతను వివరించారు. మండలంలోని అంగన్వాడి సెంటర్లలో పోషణ మాస కార్యక్రమాలు సెప్టెంబర్ 17 నుంచి ప్రారంభమై అక్టోబర్ 16 వరకు ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా పలిమేల మండలంలో పోషణ మాస కార్యక్రమం ను సూపర్వైజర్ శివరాణి ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్ల సహాయంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిడిపిఓ రాధిక గర్భిణీ స్త్రీల గురించి వివరిస్తూ గర్భిణీలు మొదటగా అంగన్వాడీలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఐరన్ మరియు కాలుష్యం టాబ్లెట్లు తీసుకుంటూ ప్రతినెల మెడికల్ అసైన్మెంట్ చేపించు కుంటూ, గర్భిణీ దశలో 10 నుండి 12 కేజీల వరకు భరువు పెరగాలని, హిమోగ్లోబిన్ పర్సంటేజ్ ఉండేలా చూసుకోవాలని వివరిస్తూ 1000 రోజుల ప్రాముఖ్యతను గురించి వివరించారు. పిల్లలు ఏ అభివృద్ధి ఏ వయసులో ఎలా జరగాలి అనే విషయాలపై వివరించి, కిశోర బాలికలకు హిమోగ్లోబిన్ పర్సంటేజ్ ఉండాలని, వాళ్లు తీసుకునే ఆహారం క్వాంటిటీ, క్వాలిటీ గురించి చెప్పడం జరిగింది, ఆహారంలో ఎక్కువగా మిల్లెట్స్ ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో పిల్లలకు మెడికల్ అసైన్మెంట్ చేపించి, మెడిటేషన్ చేయడం జరిగింది. కిషోర్ బాలికలకు హెచ్ బి టెస్టులు చేయడం జరిగింది, బ్లడ్ తక్కువ ఉన్న వారికి ఐరన్ టాబ్లెట్ ఇవ్వడం జరిగింది. తదనంతరం గర్భిణులకు శ్రీమంతాలు, పిల్లలకు అక్షరాభ్యాసము చేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, తల్లులు, కిషోర్ బాలలు పాల్గొన్నారు.

# యూరియా కొరతతో రైతు కంట కన్నీరు

**కృత్రిమ కొరతను ఏర్పరుస్తున్న యూరియా పంపిణీ కేంద్రాలు**
**బ్లాక్ మార్కెట్ కు యదేచ్ఛగా యూరియా సరఫరా**
**చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు**
**కృత్రిమ కొరతను పలువురు అధికారులు ప్రభుత్వ తప్పుగా చూపుతున్నరని వినికిడి**



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉమ్మడి మహాదేవపూర్ మండలంలో యూరియా కొరతతో రైతు కంట కన్నీరు పెట్టుకుంటున్నాడు. ఉమ్మడి మహాదేవపూర్ మండలంలోని సదరు యూరియా పంపిణీ కేంద్ర నిర్వహకులు ఇరుగు పొరుగు వారి పేర్లపై అవసరం లేకున్నా, వ్యవసాయం చేయకున్నా వారిపై యూరియా బస్తాలను తీసుకొని అక్రమంగా నిలువ ఉంచడంతో అవసరం ఉన్న రైతుకు యూరియా బస్తాలు దొరకక పోవడంతో మండలంలో యూరియా కృత్రిమ కొరతకు తెరలేపినట్లు అయ్యింది. ఇలా కృత్రిమ కొరతను అసరా చేసుకొని అక్రమంగా నిల్వ ఉంచిన బస్తాలను బ్లాక్ మార్కెట్ లో అత్యవసర పరిస్థితిలో అదే రైతుకు ఒక్కో యూరియా బస్తా కు సుమారు 400 రూపాయల చొప్పున విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారనీ సమాచారం. దీనిపై రైతులే ప్రత్యేక దృష్టి పెట్టి మహాదేవపూర్ మండల కేంద్రంలో అక్రమంగా యూరియా బస్తాలను రాత్రికి రాత్రే తరలిస్తున్న ట్రాక్టర్ ని పట్టుకొని పోలీసులకు పట్టించిన విషయం తెలిసిందే. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు ఉమ్మడి మండలంలోని యూరియా పంపిణీ కేంద్రాల పై సంబంధిత అధికారుల నియంత్రణ కోల్పోవడం వలనే బ్లాక్ మార్కెట్ లోకి యూరియా సరఫరా అవుతుందని మండలంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇది ఇలా ఉంటే ఒక యూరియా పంపిణీ కేంద్రం వద్ద ఒక యూరియా బస్తా కి అదనంగా 50 రూపాయలు వసూలు చేస్తూ యూరియా పంపిణీ చేశారని సమాచారం. పలువురు అధికారులు అయితే ఈ కృత్రిమ యూరియా కొరతను ప్రభుత్వ ముందస్తు చర్యల వైఫల్యంగా అభివర్ణిస్తున్నారని వినికిడి. ఇప్పటికైనా సంబంధిత అధికారుల స్పందించి ఉమ్మడి మండలంలో యూరియా కృత్రిమ కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని మండల రైతులు అధికారులని వేడుకుంటున్నరు.

# బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**జిల్లా అధికార యంత్రాంగాన్ని ఆదేశించిన ఇన్చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్**

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 21వ తేదీ నుండి 30వ తేదీ వరకు నిర్వహించే బతుకమ్మ పండుగ ఏర్పాట్లను జిల్లాలో ఘనంగా చేపట్టాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ మంగళవారం అధికారులను ఆదేశించారు.

తెలంగాణలోనే బతుకమ్మ పండుగ కు ఒక ప్రత్యేకత ఉందన్నారు. వివిధ రకాల పూలతో అంగరంగ వైభవం గా కన్నుల పండగగా, మహిళల పండుగగా ప్రఖ్యాతిగాంచిందని, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో బతుకమ్మ పండుగ ప్రాముఖ్యత సంతరించుకున్నదని తెలిపారు. జిల్లాలో బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లాలోని సంబంధిత శాఖల అధికారులకు విధులు కేటాయించారు. జిల్లాలోని బతుకమ్మ ఆడే ప్రదేశాలను ముందుగా గుర్తించి మహిళలకు రక్షణ కల్పించడంతోపాటు బతుకమ్మ కుంట, రంగప్ప చెరువు ప్రాంతాలలో ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేపట్టాలని పోలీస్ శాఖ అధికారులకు సూచించారు.

# పోషకాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం

**సిడిపిఓ డేబోరా**

**రాయపర్తి సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి:** పోషకాహారము తోనే సంపూర్ణ ఆరోగ్యము ఏర్పడుతుందని సిడిపిఓ డేబోరా అన్నారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోనీ కొత్త రాయపర్తి అంగన్వాడి కేంద్రంలో సోమవారం పోషణ పక్వాడ లో భాగంగా పోషన్ మాస వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలోవిద్యార్థులకు, తల్లులకు, గర్భిణీలకు,బాలింతలకు, కిషోర బాలికలకు పోషన్ మాస ప్రాముఖ్యతను వివరిం చారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిడిపిఓ డెబోరా మాట్లాడుతూ పోషకాహార లోపం వల్లనే అనారోగ్యాలు ఏర్పడతాయని, ప్రతి ఒక్కరు అంగన్వాడీల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి పిల్లవాడికి ఆకుకూరలు, పాలు ,గుడ్లు, రక్తహీనత నివారణ కోసం పల్లీలు, బెల్లం , బాలామృతం అందజేయాలన్నరూ. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గర్భిణీలు ,బాలింతలు, కిషోర బాలికలకు అంగనువాడి కేంద్రంలో తయారుచేసిన పోషకాహార పదార్థాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలోసూపర్వైజర్ మాధవి లత, ఫోర్త్ సెంటర్ అంగన్వాడీ టీచర్ కృష్ణవేణి,అంగన్వాడీ టీచర్లు విజయరాణి, శశిరేఖ, చంద్రకళ కవిత తదితరులు పాల్గొన్నారు.

# గీసుగొండ మండలంలో ఘనంగా కీ.శే.సిరంగి సౌందరయ్య 24వ వర్ధంతి వేడుకలు

**-డాక్టర్ సౌందరయ్య సేవలు మరువలేనివి**

**-పరకాల నియోజకవర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్**



**సంగెం,గీసుగొండ,సెప్టెంబర్23(ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ కోసం ఎనలేని సేవలు అందించి నక్సలైట్ ఫిరంగి గుండ్లకు అమరుడైన బీజేపీ సీనియర్ నాయకుడు సిరంగి సౌందరయ్య సేవలు మరువలేనివి అని పరకాల నియోజకవర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్ మాజీ మండల అధ్యక్షుడు చొక్కం శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రోజున సౌందరయ్య 24వ వర్ధంతి సందర్భంగా గీసుగొండ మండలంలోని ఊకల్ హవెలి క్రాస్ వద్ద బిజెపి నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో ఆహార పొట్లాలు ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్,మాజీ మండల అధ్యక్షుడు చొక్కాం శ్రీనివాస్,జిల్లా కౌన్సిల్ మెంబర్ జాన్ విక్రమ్,జిల్లా అధికార ప్రతినిధి సల్ల సాంబరాజు,శక్తి కేంద్రా ఇంచార్జ్ ఏడాకుల రాజిరెడ్డి,స్థానిక ఎన్నికల ఇన్చార్జ్ గడ్డమీద బాలరాజు,కోశాధికారి తిరుపతిరెడ్డి,సీనియర్ నాయకుడు ఆకుల వెంకన్న,ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు బాదవత్ రమేష్,బోత సదానందం,ముల్క సత్యనారాయణ,కత్తి వెంకన్న,బూర్గుల యుగేందర్,ఆరకట్ల ప్రవీణ్,ఊట్ల రాసుధరెడ్డి,మొలుగూరి శ్రీనివాస్,నాడే శ్రీధర్,ఘటికే నాగరాజు,కంబాల రాజు,కొత్తగట్టు బాలకృష్ణ,బోయిని ఓదెలు,ఎంబడి రాజశేఖర్,దూడల శ్రీకాంత్,తాళ్లపెల్లి కుమార్ స్వామి,తిప్పారపు అజయ్,తిప్పారపు ప్రశాంత్,కన్నె నాగరాజు,సింగిరెడ్డి అనిల్,గాదం లక్ష్మయ్య,లకిడే రాజు,తాళ్లపల్లి రాజమౌళి,తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి దేవి అలంకరణలో అమ్మవారు దర్శనం



**కాళేశ్వరం, సెప్టెంబర్ 23.ప్రజాజ్యోతి:** కాళేశ్వరం లోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వరఆలయంలో దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా అనుబంధ ఆలయంలోని శ్రీ శుభానంద దేవి అమ్మవారు రెండవ రోజు గాయత్రీ దేవి అలంకరణతో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు గణపతి లలితార్చన 9 గంటల నుండి 11 గంటల వరకు గణపతి నవగ్రహ రుద్ర పంచసూక్త హెూమము రాజ్య శ్యామల అర్చన. లలితార్చన ఆలయ అర్చకులు జరిపారు. సాయంత్రం మూల మంత్ర చండీ హెూమం. రాత్రి లలితార్చన చండీ అర్చనలు చేపట్టారు.భజన కార్యక్రమం అనంతరం అమ్మవారి తీర్థప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో భక్తులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## అధిక వర్షాలకు చీడపీడల బెడద..

# రైతులు అప్రమత్తంగా ఉండాలి

**- డాక్టర్ ఎ. విజయభాస్కర్**



**హసన్‌పర్తి, సెప్టెంబర్-23(ప్రజాజ్యోతి):** వానాకాలంలో వరి, పత్తి పంటలలో చీడపీడల విస్తృతి పెరిగే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఎ. విజయభాస్కర్ సూచించారు.సీతంపేట గ్రామంలో మంగళవారం నిర్వహించిన "వరి, పత్తిలో చీడపీడల నివారణ"పై రైతు శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ%రి%వరిలో దోమపోటు తెగులు నివారణ కోసం యూరియా అధికంగా వాడకూడదని, సకాలంలో డైనోట్ఫురాన్ పురుగుమందును ఎకరాకు 80 గ్రాములు చొప్పున పిచికారీ చేయాలని సూచించారు. చిరు పొట్ట దశలో కంకి నల్లి, గింజ మచ్చలు రాకుండా ఉండేందుకు ముందుగానే స్పిరోమెసిఫిన్ 200 మిల్లీలీటర్లు, ప్రోపికోనజోల్ 200 మిల్లీలీటర్లు ఎకరాకు చొప్పున పిచికారీ చేయాలని రైతులకు సూచించారు.పత్తిలో కాయకుళ్ళు, గులాబీ పురుగు నివారణకు పత్తి పంటను ఎరివేసి నవంబర్ కల్లా ముగించుకోవాలి, అనంతరం ఇతర పంటలు వేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ బి.వి. రాజకుమార్ మాట్లాడుతూ ఉద్యాన పంటల్లో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలను వివరించారు.డాక్టర్ ఆర్. విశ్వతేజ రైతు ఉత్పత్తిదారులసంఘాలప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో అభ్యుదయ రైతులు ఆదిరెడ్డి, మల్లారెడ్డి, వ్యవసాయ విద్యార్థులు మరియు అనేకమంది రైతులు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## ఘనంగా డా. సిరంగి సౌందరయ్య 24వ వర్ధంతి





**పరకాల, సెప్టెంబర్ 23, ప్రజాజ్యోతి :** హిందుత్వ విలువల కోసం తన జీవితాన్ని అర్పించిన జాతీయవాది, అమరుడైన డాక్టర్ సిరంగి సౌందరయ్య 24వ వర్ధంతిని పరకాల నియోజకవర్గంలో మంగళవారం పురస్కరించుకుని ఘనంగా నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో పరకాల, దామెర, నడికూడ, ఆత్మకూరు, గీసుకొండ, సంగెం మండలాల్లో ఘనంగా నివాళులు అర్పించారు. డాక్టర్ సౌందరయ్య జ్ఞాపకార్థంగా నియోజకవర్గం లోని ప్రతి మండలంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి, ఆయన త్యాగాన్ని స్మరించుకున్నారు. మండల అధ్యక్షులు మాట్లాడుతూ, "మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన సౌందరయ్య, జాతీయ భావజాతిని ఆమోదించి బీజేపీ పార్టీ పటిష్టత కోసం జీవితాంతం శ్రమించారు. ఆయన ఆశయాలు ఈరోజు కూడా బీజేపీ కార్యకర్తలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి" అని పేర్కొన్నారు.నక్సలైట్ గుండాల చేతిలో ప్రాణాలు కోల్పోయిన సౌందరయ్యను "జాతీవాద అమరుడిగా" కొనియాడుతూ, పార్టీ తరపున ఆయన త్యాగాలను ఎన్నటికీ మరిచిపోలేమని నేతలు తెలిపారు. పార్టీ శ్రేణులు ఆయన ఆశయ సాధనకు కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల అధ్యక్షుడు కాసగాని రాజ్ కుమార్, దామర మండల అధ్యక్షుడు వేల్పుల రాజ్ కుమార్, నడికుడ మండల అధ్యక్షుడు ఎరుకల దివాకర్, జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీరామ్ రెడ్డి, తదితర మండల అధ్యక్షులతో పాటు బిజెపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అధిక దిగుబడినిచ్చే రాశి స్విఫ్ట్ పత్తి విత్తనం మెగా ఫీల్డ్ డే



**జమ్మికుంట, సెప్టెంబర్23( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలం మర్రివానిపల్లి కి చెందిన రైతు మర్రి రాజిరెడ్డి పత్తి క్షేత్రం లో రాశి సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ వారు రైతులకు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో రీజినల్ బిజినెస్ మేనేజర్ ప్రదీప్ కుమార్, టెర్రిటరీ సేల్స్ మేనేజర్ వెంకటరమణా రెడ్డి హుజురై జ్యోతి ప్రజ్వోలన చేసి కార్యక్రమం ప్రారంభించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాసి స్విఫ్ట్ హైబ్రిడ్ పత్తి తొందరగా కాపుకు వచ్చే రకమని, ప్రతికూల వాతావరణం లో రసం పీల్చె పురుగులను సమర్థవంతంగా తట్టుకొని ఎక్కువ కాయలను నిలుపుకునే సామర్థ్యం కలిగి ఉందన్నారు.. గులాబీ రంగు పురుగు ఆశించకా ముందే పంట ఏరుటకు వస్తుందని, పత్తి ఏరడానికి కూలీలకు ఖర్చు తక్కువ అవుతుందని పేర్కొన్నారు.తక్కువ పెట్టుబడి తో అత్యధిక దిగుబడిని ఇచ్చే రకమని రైతులకు వివరించారు.. ఈ కార్యక్రమంలో ,డీలర్లు, కంపెనీ డిస్ట్రిబ్యూటర్లు ప్రకాష్ ఫర్టిలైజర్ సతీష్, కంపెనీ సిబ్బంధి గడ్డి శ్రీనివాస్, హరీష్, కోట శ్రీనివాస్, శేఖర్ మండలంలోని 400 మంది రైతులు పాల్గొన్నారు.

## హత్య కేసును ఛేదించిన పోలీసులు

**-ఇద్దరు అరెస్ట్ ఒకరు పరారీ**

**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):** సిరిగిరి రమేష్ తో



చందుర్తిలో గల భూమిని ఎస్సి కార్పొరేషన్ లోన్ పై పెట్రోల్ బంక్ నిమిత్తం చిర్రం రవి. సిరిగిరి రమేష్ కు రిజిస్ట్రేషన్ చేసినాడు, కానీ పెట్రోల్ బంక్ ఇవ్వలేదు తిరిగి భూమిని రిజిస్ట్రేషన్ కూడా చెయ్యలేదు, ఈ భూమి నాదే అంటూ ఎవ్వరికైనా అమ్ముదామని ప్రయత్నాలు మొదలు పెట్టాడు ఇట్టి విషయం తెలుసుకున్న చిర్రం రవి తన భూమి తనకు దక్కాలంటే సిరిగిరి రమేష్ ను అంతం చెయ్యాలని నిర్ణయించుకొని ఎద్దండి వెంకటేష్, మరియు అలా వంశీ లకు సూపరి ఇచ్చి పథకం ప్రకారం తేదీ 19-09-2025 రోజున రాత్రి అందాజ 08:00 గంటల సమయంలో పెద్దూరు సబ్ స్టేషన్ సమీపంలో కారు ఆపి, కారులో నిద్రిస్తున్న సిరిగిరి రమేష్ ను,అలా వంశీ కదలకుండా గట్టిగా కాళ్ళు పట్టుకొని ఉండగా, చిర్రం రవి కారు వెనక సీట్లో కూర్చొని సిరిగిరి రమేష్ ను కదలకుండా గట్టిగా పట్టుకోగా, డ్రైవర్ సీట్ లో కూర్చున్న ఏద్దండి వెంకటేశు వారితో తెచ్చుకున్న కత్తితో సిరిగిరి రమేష్ గొంతులో, చాతి పై పలు మార్లు పొడిచి హత్య చేసినారు. తర్వాత సిరిగిరి రమేష్ చనిపోయాడని నిర్ధారించుకొని ఎద్దండి వెంకటేష్ శవాన్ని కారులో తీసుకువచ్చి వేములవాడ లోని నంది కమాన్ సమీపంలో గల రమేష్ యొక్క నందీశ్వర టౌన్ షిప్ వెంచర్ లో కారు వదిలిపెట్టి పారిపోయారు.పోలీసు వారు తమ గురించి వెతుకుతారనే భయంతో పారిపోతుండగా వేములవాడ లోని సాయి రక్షా దాబా సమీపంలో పోలీస్ వారు ఏద్దండి వెంకటేష్ మరియు అలా వంశీలను కారుతోయుక్తంగా పట్టుకొని వారి వద్ద నుండి ఒక ఇన్నోవా కారు ను ,ఒక మొబైల్ ఫోన్ మరియు పెద్దండి వెంకటేష్, రమేష్ ను చంపడానికి ఉపయోగించిన కత్తిని సీజ్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగినది.ప్రస్తుతం చిర్రం రవి పరారీ లో ఉన్నాడని పోలీసులు తెలిపారు.

## "ప్రజా జ్యోతి" ఎఫెక్ట్

**- అంగన్వాడి కార్యకర్త తొలగింపు**

**- సిడిపిఓ, సూపర్వైజర్లకు షో కాజ్ నోటీసులు జారీ**

**హుజూరాబాద్, సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి :** ప్రజా జ్యోతి దినపత్రికలో




" అంగన్వాడీల చేతివాటం... అంగట్లో పౌష్టికాహారం " అనే శీర్షికన ప్రచురితమైన వార్త కథనానికి స్పందించిన జిల్లా కలెక్టర్ పమేల సత్పతి విచారణకు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. విచారణలో భాగంగా అక్రమాలకు పాల్పడిన అంగన్వాడీ కార్యకర్త రాజమ్మ ను విధుల నుంచి తొలగించినట్లు, సూపర్వైజర్ శిరీష కు షోకాజ్ నోటీసు, సిడిపిఓ సుగుణకు మెమోను జిల్లా కలెక్టర్ జారీ చేసినట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారిని మార్త సరస్వతి తెలిపారు. పట్టణంలోని కరీంనగర్ రోడ్ లోని రేణుక ఎల్లమ్మ వైన్స్ పర్మిట్ రూంలో అంగన్వాడి కోడిగుడ్లను విక్రయించిన పర్మిట్ రూమ్ యజమాని చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

## ఆయుర్వేద మెగా క్యాంపు నిర్వహణ

**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 23( ప్రజా జ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా



సిరిసిల్ల కుసుమారామయ్య ఉన్నత పాఠశాలలో ధన్వంతరి పుట్టినరోజు సందర్భంగా పదవ జాతీయ ఆయుర్వేద దినోత్సవం పురస్కరించుకొని ఆయుర్వేద మెగా క్యాంపు నిర్వహించారు ఇట్టి క్యాంపులో ప్రజలకు వారికి ఉన్న ఆరోగ్య సమస్యలకు మందుల పంపిణీ చేశారు ఇట్టి కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధికారి డాక్టర్ శశి ప్రభ ఆయుర్వేద క్యాంప్ ఇంచార్జ్ డాక్టర్ కళ్యాణ డాక్టర్ స్వరూప డాక్టర్ స్వాతి డాక్టర్ శ్వేతా డాక్టర్ బ్యూల కుమారి అలాగే ఫార్మసిస్ట్ పుష్పలత ప్రవీణ్ లావణ్య ఎస్ ఎన్ ఓస్ సరోజ శారద అలాగే రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల యునాని డిస్పెన్సరీ యోగా శిక్షకులు బి శ్రీనివాస్ టి స్వప్న వేములవాడ డిస్పెన్సరీ యోగా శిక్షకులు %% కృష్ణ రిషిక నిజాంబాద్ డిస్పెన్సరీ %ది% అశోక్ పుష్పలత బొప్పాపూర్ డిస్పెన్సరీ శ్రీకాంత్ శిరీష యోగ శిక్షకులు మరియు మున్సిపల్ మాజీ చైర్మన్ ఆడెపు రవీందర్ మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ కుసుమ రామయ్య ప్రధానోపాధ్యాయులు మోతిలాల్ ఎన్జీవో అధ్యక్షులు చింతూరు భాస్కర్ ఆశా వర్కర్స్ ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులు

- ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది
- పోరాటానికి,పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మ తల్లులు
- సమ్మక్కసారలమ్మ ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది
- రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులని, ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు.మంగళవారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంకు హెలికాప్టర్ లో మధ్యాహ్నం 12 గంటల 27 నిముషాలకు చేరుకున్న రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,రెవెన్యూ,గృహనిర్మాణం,సమాచార పౌరసం బంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి,పర్యావరణం, అటవీ,దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ,సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డిలకు రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎస్సీ,ఎస్టీ,గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,వరంగల్ మహబూబాబాద్ ఎంపీలు కడియం కావ్య,పోరిక బలరాం నాయక్,ఎమ్మెల్సీ లు,ఎమ్మెల్యేలు,జిల్లా కలెక్టర్ దివాకర,జిల్లా ఎస్పీ శబరీష్ పుష్పగుచ్చాలు ఇచ్చి ఘనస్వాగతం పలికారు.హెలిప్యాడ్ నుండి కమాండ్ కంట్రోల్ రూం ప్రాంగణంలో ముఖ్య మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.గిరిజన కొమ్ముకోయ నృత్యంతో, గిరిజన సంప్రదాయం ప్రకారం గద్దెల వద్దకు సిఎంకు ఘన స్వాగతం పలికారు.అనంతరం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్లకు 68 కేజీల ఎత్తు బంగారం సమర్పించి,శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మేడారంలో గిరిజన సంక్షేమ శాఖ,దేవాదాయశాఖ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రులు,సీనియర్ అదికారులు,పూజారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి,విస్తరణకు సంబంధించిన ప్రణాళిక, డిజైన్లను పూజారులు, ఆదివాసీ సంఘాలకు అధికారులు వివరించారు. ఈ సమావేశంలో ఆలయ పూజారులు,ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలు సిఎం తెలుసుకున్నారు.ఆలయం విస్తరణ,అభివృద్ధిని ముక్త కంఠంతో పూజారులు, ఆదివాసీ సంఘాలు ఏకీభవించారు. ఆదివాసీ సంస్కృతిసాంప్రదాయాలకు సంబంధించి పలుఅంశాలు ముఖ్యమంత్రి దృష్టికి ఆది వాసీ సంఘాలు తీసుకు వచ్చారు.ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..వందరోజుల్లో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రాతి కట్టడాలతోనే నిర్మాణాలు ఉండాలని అధికారులకు సూచించారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ప్రకృతి ఒడిలో ఉన్నట్లుగా సమ్మక్క సారలమ్మ ఆలయం ఉందని అన్నారు.ప్రకృతివైపరీత్యాలను తట్టుకునేలా నిర్మాణాలు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధిలో భాగస్వాములైన వారి జన్మ ధన్యం అవుతుందని తెలిపారు.ఇలాంటి అవకాశం ఈజన్మకు దక్కిన వరంలాంటి దని,ఆదాయం ఆశించి కాదు.. భక్తితో పనిచేయాలని సూచించారు.ఆదివాసీ పోరాట చరిత్రను,స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించేలా పని చేయాలని అన్నారు.జంపన్న వాగులో నీటి నిల్వ ఉండేలా సాగు నీటిపారుదలశాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించాలని, అవసరమైన చోట చెక్ డ్యామ్ లు నిర్మించాలని,రాబోయే వంద రోజులు సమ్మక్క సారలమ్మ మాలధారణ చేసినట్లుగా నిష్ఠతో పనిచేయాలన్నారు. నిధులు గ్రీన్ చానల్ లో విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.. పనులు పూర్తిచేయించుకునే బాధ్యత మీపై ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి ప్రత్యేకంగా ఒక డెడికేటెడ్ టీమ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే మహా జాతరకు విచ్చేసే భక్తులకు ప్రభుత్వం పక్షాన మరింత సౌకర్యవంతంగా సదుపాయాలు కల్పించాలనే ధ్యేయంతో, గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలను పరిగణనలోకి తీసుకుని సమ్మక్క సారమ్మల గద్దెలు ప్రాంగణం,పునరుద్ధరణ పనులు చేపట్టినట్లు సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలను, విశ్వాసాలను పరిగణనలోకి తీసుకుని వారిని భాగస్వాములను చేస్తూ ఆలయ అభివృద్ధి ఉంటుందని సీఎం స్పష్టం చేశారు.అనంతరం బహిరంగ సభలో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మేడారం జాతర ప్రపంచం లోనే అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందిందని,ఈ జాతర తెలంగాణ ప్రజల ఆత్మీయత,భక్తి, సాంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని, పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క,సారలమ్మ తల్లులని,నేను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుండి అమ్మవార్లను సందర్శిస్తున్నానని,ఫిబ్రవరి 6,2023న ఈ గడ్డ మీద నుంచే పాదయాత్ర మొదలు పెట్టానని,సమ్మక్కసారలమ్మ ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు.సమ్మక్కసారలమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించి, శాశ్వత ప్రాతి పదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించామని అన్నారు. సంప్రదాయానికి గౌరవం ఇవ్వాలనే ఆలోచనతో మీ అభిప్రాయాలు తీసుకునేందుకు ఇక్కడికి వచ్చామని తెలిపారు. సంప్రదాయంలో వీసమెత్తు కూడా తేడా రాకుండా ఉండాలనేదే మాఅభిమతం అన్నారు.ఇది డబ్బులతో కొలిచేది కాదు.. నమ్మకంతో కొలిచేదని,ఈ నమ్మకాన్ని మరింత పెంచేలా అభివృద్ధి ఉండాలన్నారు. మేడారం జాతర తెలంగాణ సాంస్కృతిక గొప్పతనాన్ని, గిరిజనుల పోరాట చరిత్రను ప్రతిబింబిస్తుందని,ఈ వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందేలా కాపాడు కోవాలని పిలుపునిచ్చారు. మేడారంలో సమ్మక్క సారలమ్మ గద్దెలు,ప్రాంగణ పునరుద్ధరణ పనుల డీజన్లను విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం కుంభమేళాకు వేల కోట్ల రూపాయలు కేటాయిస్తున్న నేపథ్యంలో మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించడానికి నిధులను కేటాయించే విషయంలో కేంద్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలని అన్నారు.తెలంగాణ ప్రాంతంలో ములుగు జిల్లా అటవీ ప్రాంతంలో ఉన్న సమ్మక్క సారలమ్మ ప్రాంగణం కూడా ఒక గొప్ప దేవాలయమని,ఈ జాతరకు ఎన్నో ఏళ్ల చరిత్ర పోరాట ప్రతిమ రాచరికం మీద తిరుగుబాటు జెండా ఎగరేసిన సమ్మక్క సారలమ్మ జాతరకు కేంద్రం జాతీయ హోదా కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఆసియాలోని అతి పెద్ద గిరిజన జాతర తెలంగాణ కుంభమేళాగా అభివర్ణించే శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణాన్ని పునరుద్ధరించడం కోసం స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మన ప్రాంతానికి రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.వనదేవతల గద్దెల పునరుద్ధరణలో భాగంగా భక్తుల విశ్వాసం నమ్మకం ఆదివాసీల ఆచార సాంప్రదాయాలకు ఎలాంటి



భంగం వాటిల్లకుండా జాతర ప్రాశస్త్యం అనేక శతాబ్దాలు గుర్తుండిపోయేలా ప్రణాళిక రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు.వనదేవతల ప్రాంగణాన్ని పూర్తిగా గ్రానైట్ రాయితో నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు.శ్రీ సమ్మక్క సారలమ్మ చరిత్ర 13వ శతాబ్దంలో మొదలైందని మరో వెయ్యి సంవత్సరాలు జాతర వైభోగం,ఆదివాసీ సాంప్రదాయాలు గుర్తుండేలా అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు.గతంలో శ్రీ సమ్మక్క సారలమ్మ మహాజాతరను అధికారికంగా నిర్వహించే అవకాశం ఇవ్వాలని కోరుకోవడం జరిగిందని,అదే మాదిరిగా నా కోరికను తీరుస్తూ ప్రజాప్రభుత్వం ఏర్పాటు జరిగి జాతరను అధికారికంగా నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరమే మేడారం ప్రాంతాన్ని అభివృద్ధి పరచాలని స్వయంగా ముఖ్యమంత్రితో చర్చించడం జరిగిందని,అదే మాదిరిగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారని వెంటనే అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారని పేర్కొన్నారు. సమ్మక్క సారలమ్మ ఆసీసుల ద్వారా సకల జనులు బాగుంటారని అన్నారు.ప్రజాపాలన రావాలని ముఖ్యమంత్రి మేడారం ప్రాంతం నుండి పాదయాత్ర ప్రారంభించడం జరిగిందని తల్లుల ఆశీర్వాదంతోనే ప్రజా పాలనకు శ్రీకారం చుట్టడం జరిగిందని, అదేవిధంగా ముఖ్యమంత్రికి తల్లుల ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. వెయ్యేళ్ళ పాటు పటిష్టమైన రీతిలో ఉండేలా నిర్మాణం ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. గద్దెల విస్తరణ విషయంలో అనేక అపోహాలు ఉన్ననేపథ్యంలో నిర్మాణం ఏవిధంగా జరగాలని,ఆచార సాంప్రదాయాలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా చూడడం కోసం స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇక్కడికి రావడం అనేది చాలా సంతోషంగా ఉందని తల్లుల ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం వర్ధిల్లాలని అన్నారు.అనంతరం మధ్యాహ్నం 2 గంటల 45 నిమిషాలకు ముఖ్యమంత్రి హెలికాప్టర్ హైదరాబాద్ కు బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు పింగిలి శ్రీపాల్ రెడ్డి,బస్వ రాజు సారయ్య,ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు,బాలు నాయక్,కడియం శ్రీహరి, మురళీనాయక్,రేవూరి ప్రకాశ్ రెడ్డి,నాయిని రాజేందర్ రెడ్డి,కెఆర్ నాగరాజు,గండ్ర సత్య నారాయణరావు,కోరం కనక య్య, ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు,వెడ్మా బొజ్జు, తెలం గాణ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోదెం వీరయ్య,ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి, దేవాదాయశాఖ ప్రధాన కార్యదర్శి శైలజరామయ్యర్,పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు,ఏటూరునాగారం ఎఎస్పీ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జీ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,ఈఓ వీరస్వామి,జిల్లా స్థాయి అధికారులు,పూజారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



